| | |
|---|---|
| Test Paper : **II** | Test Booklet Serial No. : ____________ |
| Test Subject : **PUBLIC ADMINISTRATION** | OMR Sheet No. : ____________ |
| Test Subject Code : **A-21-02** | Hall Ticket No. ☐☐☐☐☐☐☐☐☐ (Figures as per admission card) |

**Name & Signature of Invigilator**

Name : ____________ Signature : ____________

**Paper : II**
**Subject : PUBLIC ADMINISTRATION**

Time : 1 Hour 15 Minutes — Maximum Marks : 100

Number of Pages in this Booklet : **24** — Number of Questions in this Booklet : **50**

**Instructions for the Candidates**

1. Write your Hall Ticket Number in the space provided on the top of this page.
2. This paper consists of fifty multiple-choice type of questions.
3. At the commencement of examination, the question booklet will be given to you. In the first 5 minutes, you are requested to open the booklet and compulsorily examine it as below :
   (i) To have access to the Question Booklet, tear off the paper seal on the edge of this cover page. Do not accept a booklet without sticker-seal and do not accept an open booklet.
   (ii) **Tally the number of pages and number of questions in the booklet with the information printed on the cover page. Faulty booklets due to pages/questions missing or duplicate or not in serial order or any other discrepancy should be got replaced immediately by a correct booklet from the invigilator within the period of 5 minutes. Afterwards, neither the Question Booklet will be replaced nor any extra time will be given.**
   (iii) After this verification is over, the Test Booklet Number should be entered in the OMR Sheet and the OMR Sheet Number should be entered on this Test Booklet.
4. Each item has four alternative responses marked (A), (B), (C) and (D). You have to darken the circle as indicated below on the correct response against each item.
   **Example** : (A) (B) ● (D)
   where (C) is the correct response.
5. Your responses to the items are to be indicated in the **OMR Sheet given to you**. If you mark at any place other than in the circle in the Answer Sheet, it will not be evaluated.
6. Read instructions given inside carefully.
7. Rough Work is to be done in the end of this booklet.
8. If you write your name or put any mark on any part of the OMR Answer Sheet, except for the space allotted for the relevant entries, which may disclose your identity, you will render yourself liable to disqualification.
9. You have to return the test question booklet and OMR Answer Sheet to the invigilators at the end of the examination compulsorily and must not carry it with you outside the Examination Hall.
10. **Use only Blue/Black Ball point pen.**
11. **Use of any calculator or log table etc., is prohibited.**
12. **There is no negative marks for incorrect answers.**

**అభ్యర్థులకు సూచనలు**

1. ఈ పుట పై భాగంలో ఇవ్వబడిన స్థలంలో మీ హాల్ టికెట్ నంబరు రాయండి.
2. ఈ ప్రశ్న పత్రము యాభై బహుళైచ్ఛిక ప్రశ్నలను కలిగి ఉంది.
3. పరీక్ష ప్రారంభమున ఈ ప్రశ్నాపత్రము మీకు ఇవ్వబడుతుంది. మొదటి ఐదు నిమిషములలో ఈ ప్రశ్నాపత్రమును తెరిచి క్రింద తెలిపిన అంశాలను తప్పనిసరిగా సరిచూసుకోండి.
   (i) ఈ ప్రశ్న పత్రమును చూడడానికి కవర్‌పేజి అంచున ఉన్న కాగితపు సీలును చించండి. స్టిక్కర్ సీలులేని మరియు ఇదివరకే తెరిచి ఉన్న ప్రశ్నాపత్రమును మీరు అంగీకరించవద్దు.
   (ii) కవరు పేజి పై ముద్రించిన సమాచారం ప్రకారం ఈ ప్రశ్నపత్రములోని పేజీల సంఖ్యను మరియు ప్రశ్నల సంఖ్యను సరిచూసుకోండి. పేజీల సంఖ్యకు సంబంధించి గానీ లేదా సూచించిన సంఖ్యలో ప్రశ్నలు లేకపోవుట లేదా నిజప్రతి కాకపోవుట లేదా ప్రశ్నలు క్రమపద్ధతిలో లేకపోవుట లేదా ఏవైనా తేడాలుండుట వంటి దోషపూరితమైన ప్రశ్న పత్రాన్ని వెంటనే మొదటి ఐదు నిమిషాల్లో పరీక్షా పర్యవేక్షకునికి తిరిగి ఇచ్చివేసి దానికి బదులుగా సరిగ్గా ఉన్న ప్రశ్నపత్రాన్ని తీసుకోండి. తదనంతరం ప్రశ్నపత్రము మార్చబడదు అదనపు సమయం ఇవ్వబడదు.
   (iii) పై విధంగా సరిచూసుకొన్న తర్వాత ప్రశ్నాపత్రం సంఖ్యను OMR పత్రము పై అదేవిధంగా OMR పత్రము సంఖ్యను ఈ ప్రశ్నాపత్రము పై నిర్దిష్టస్థలంలో రాయవలెను.
4. ప్రతి ప్రశ్నకు నాలుగు ప్రత్యామ్నాయ ప్రతిస్పందనలు (A), (B), (C) మరియు (D) లుగా ఇవ్వబడ్డాయి. ప్రతిప్రశ్నకు సరైన ప్రతిస్పందనను ఎన్నుకొని క్రింద తెలిపిన విధంగా OMR పత్రములో ప్రతి ప్రశ్నా సంఖ్యకు ఇవ్వబడిన నాలుగు వృత్తాల్లో సరైన ప్రతిస్పందనను సూచించే వృత్తాన్ని బాల్ పాయింట్ పెన్‌తో క్రింద తెలిపిన విధంగా పూరించాలి.
   ఉదాహరణ : (A) (B) ● (D)
   (C) సరైన ప్రతిస్పందన అయితే
5. ప్రశ్నలకు ప్రతిస్పందనలను ఈ ప్రశ్నపత్రముతో ఇవ్వబడిన OMR పత్రము పైన ఇవ్వబడిన వృత్తాల్లోనే పూరించి గుర్తించాలి. అలాకాక సమాధాన పత్రంపై వేరొక చోట గుర్తిస్తే మీ ప్రతిస్పందన మూల్యాంకనం చేయబడదు.
6. ప్రశ్న పత్రము లోపల ఇచ్చిన సూచనలను జాగ్రత్తగా చదవండి.
7. చిత్తుపనిని ప్రశ్నపత్రము చివర ఇచ్చిన ఖాళీస్థలములో చేయాలి.
8. OMR పత్రము పై నిర్ణీత స్థలంలో సూచించవలసిన వివరాలు తప్పించి ఇతర స్థలంలో మీ గుర్తింపును తెలిపే విధంగా మీ పేరు రాయడం గానీ లేదా ఇతర చిహ్నాలను పెట్టడం గానీ చేసినట్లయితే మీ అనర్హతకు మీరే బాధ్యులవుతారు.
9. పరీక్ష పూర్తయిన తర్వాత మీ ప్రశ్నపత్రాన్ని మరియు OMR పత్రాన్ని తప్పనిసరిగా పరీక్షపర్యవేక్షకుడికి ఇవ్వాలి. వాటిని పరీక్ష గది బయటకు తీసుకువెళ్లకూడదు.
10. నీలి/నల్ల రంగు బాల్ పాయింట్ పెన్ మాత్రమే ఉపయోగించాలి.
11. లాగరిథమ్ టేబుల్స్, క్యాలిక్యులేటర్‌లు, ఎలక్ట్రానిక్ పరికరాలు మొదలగునవి పరీక్షహాలులో ఉపయోగించడం నిషేధం.
12. తప్పు సమాధానాలకు మార్కుల తగ్గింపు లేదు.

www.sakshieducation.com

# PUBLIC ADMINISTRATION

## ప్రభుత్వ పాలన శాస్త్రం

## Paper – II

## పేపరు – II

1. Which one of the following machinery was created in Britain in 1967 to examine the complaints of mal-administration ?
   (A) Ombudsman
   (B) Whitley Council
   (C) Parliamentary Commissioner
   (D) Procurator General

2. Who introduced the LPG (Liberalisation, Privatisation and Globalisation) model of development in India ?
   (A) Dr. Man Mohan Singh
   (B) P.V. Narasimha Rao
   (C) Montek Singh
   (D) V. P. Singh

3. The idea of an Indian Constituent Assembly was put forward for the first time by
   (A) Maulana Azad
   (B) Annie Besant
   (C) M. N. Roy
   (D) M. K. Gandhi

1. కింది వాటిలో పరిపాలనలో దోషాలను పరిశీలించడానికి 1967 లో బ్రిటన్‌లో ఏర్పాటు చేయబడిన యంత్రాంగం ఏది ?
   (A) అంబుడ్స్‌మెన్
   (B) విట్లీ కౌన్సిల్
   (C) పార్లమెంటరీ కమీషనర్
   (D) ప్రొక్యురేటర్ జనరల్

2. భారతదేశంలో సరళీకరణ, ప్రైవేటీకరణ మరియు ప్రపంచీకరణ అభివృద్ధి నమూనాను ఎవరు ప్రవేశపెట్టారు ?
   (A) మన్‌మోహన్ సింగ్
   (B) పి. వి. నరసింహా రావు
   (C) మాంటెక్ సింగ్
   (D) వి. పి. సింగ్

3. భారత రాజ్యాంగ పరిషత్ భావనను ప్రప్రథమంగా ఎవరు ప్రతిపాదించారు ?
   (A) మౌలానా ఆజాద్
   (B) అనీబీసెంట్
   (C) యం. యన్. రాయ్
   (D) యం. కె. గాంధీ

www.sakshieducation.com

4. Which of the following statements are correct with regard to rationale for disinvestment ?

1. Stemming further outflow of these scarce public resources and making public sector as unviable
2. Reducing public debt
3. Transferring the commercial risks to the private sector
4. Use of manpower resources in excess of actual requirements

(A) 1, 2, 3 (B) 1, 2, 3, 4
(C) 3, 4 (D) 4 only

5. Match List I with List II

| List I | List II |
|---|---|
| A. Performance Budget | 1. Truman |
| B. PPBS | 2. Johnson |
| C. Zero Based Budgeting | 3. Carter |
| D. Management by objectives | 4. Peter Drucker |

**Codes :**

| | A | B | C | D |
|---|---|---|---|---|
| (A) | 1 | 2 | 3 | 4 |
| (B) | 2 | 3 | 4 | 1 |
| (C) | 4 | 3 | 1 | 2 |
| (D) | 1 | 3 | 4 | 2 |

4. పెట్టుబడుల ఉపసంహరణ హేతుబద్ధతకు సంబంధించి, కింద పేర్కొన్న వాఖ్యాలలో ఏది సరియైనది ?

1. కొరతగా ఉన్న ప్రజా వనరులను మరింతగా ఆవిరి అయిపోవడానికి దోహదపడడమే కాకుండా ప్రభుత్వ రంగ సంస్థలను మరింతగా నిర్వీర్యం చేయడానికి
2. ప్రభుత్వ అప్పులను తగ్గించడానికి
3. వాణిజ్యపరంగా వచ్చే సమస్యలను ప్రైవేటురంగానికి బదిలీ చేయడానికి
4. అవసరానికి మించి మానవ వనరులను వినియోగించడానికి

(A) 1, 2, 3 (B) 1, 2, 3, 4
(C) 3, 4 (D) 4 మాత్రమే

5. మొదటి పట్టికను రెండవ పట్టికతో జతజేయండి

| పట్టిక – I | పట్టిక – II |
|---|---|
| A. నిర్వర్తనాధార బడ్జెట్ | 1. ట్రూమన్ |
| B. పి. పి. బి. యస్ | 2. జాన్సన్ |
| C. శూన్యాధార బడ్జెట్ | 3. కార్టర్ |
| D. లక్ష్యాలచే నిర్వహణ | 4. పీటర్ డ్రక్కర్ |

కోడ్స్ :

| | A | B | C | D |
|---|---|---|---|---|
| (A) | 1 | 2 | 3 | 4 |
| (B) | 2 | 3 | 4 | 1 |
| (C) | 4 | 3 | 1 | 2 |
| (D) | 1 | 3 | 4 | 2 |

www.sakshieducation.com

6. **A :** Article 21 of the Indian Constitution guarantees protection of life and personal liberty.

**R :** Right to live with human dignity also includes protection of health.

(A) Both A and R are true and R is the correct explanation of A

(B) Both A and R are true, but R is not the correct explanation of A

(C) A is true, but R is false

(D) A is false, but R is true

7. Research Methods refer to

(A) All aspects of the implementation of research methods

(B) Set of abstract concepts and their relationships

(C) Procedures a researcher uses to gather data

(D) Framing research questions

8. Statistics is used in research to

(A) Validate the findings

(B) Analyse the empirical data

(C) Define variables

(D) Confirm the research findings

9. Which of the following are principles of Social Welfare Administration ?

1. Acceptance
2. Content
3. Open communication
4. Participation

(A) 1, 2, 3

(B) 1, 3, 4

(C) 2, 3, 4

(D) 1, 2, 4

6. ఎ : భారత రాజ్యాంగంలోని 21వ ప్రకరణ వ్యక్తి స్వేచ్ఛకు మరియు జీవితానికి రక్షణను కల్పిస్తుంది

ఆర్: వ్యక్తి గౌరవప్రదంగా జీవించే హక్కులో ఆరోగ్య రక్షణ కూడా ఒక భాగం

(A) ఎ మరియు ఆర్ రెండూ సరియైనవి మరియు ఆర్ ఎ కు సరియైన వివరణ

(B) ఎ మరియు ఆర్ రెండూ సరియైనవి కాని ఆర్ ఎ కు సరియైన వివరణ కాదు

(C) ఎ సరియైనది కాని ఆర్ తప్పు

(D) ఎ తప్పు కాని ఆర్ సరియైనది

7. పరిశోధనా పద్ధతులు దీనిని సూచిస్తాయి

(A) పరిశోధనా పద్ధతులకు సంబంధించిన అన్ని అంశాల అమలు

(B) వివిధ అమూర్త భావనలు మరియు వాటి మధ్య సంబంధాలు

(C) దత్తాంశ సేకరణలో పరిశోధకుడు ఉపయోగించే పద్ధతులు

(D) పరిశోధనా ప్రశ్నావళిని రూపొందించడం

8. పరిశోధనలో గణాంకాలను వీటికి ఉపయోగిస్తారు

(A) పరిశోధనలో వెల్లడి అయిన అంశాల ఉపయుక్తతకు

(B) అనుభవవాద దత్తాంశ విశ్లేషణకు

(C) మారునట్టి అంశాలను నిర్వచించుటకు

(D) పరిశోధనా ఫలితాలను దృఢపరుచుకోవడానికి

9. కింది వాటిలో సాంఘీక సంక్షేమ పాలన సూత్రాలు ఏవి ?

1. సమ్మతించు
2. విషయం
3. ప్రత్యక్ష భావ వ్యక్తీకరణ
4. భాగస్వామ్యం

(A) 1, 2, 3

(B) 1, 3, 4

(C) 2, 3, 4

(D) 1, 2, 4

www.sakshieducation.com

10. Which one of the following is **not** a social security legislation ?

(A) Payment of Gratuity Act

(B) Workmen's Compensation Act

(C) Maternity Benefit Act

(D) Indian Contract Act

11. Development Administration is known for its emphasize on

1. Research

2. Progressive political, economic and social goals

3. Administrative development

4. Agriculture development

(A) 2, 3

(B) 1, 2

(C) 3, 4

(D) 2, 3, 4

12. What is the chronology of events with respect to agencies in finalizing the plan project ?

(A) Planning Commission, N.D.C., Legislature, Ministry

(B) Ministry, Planning Commission, N.D.C., Legislature

(C) Legislature, N.D.C., Planning Commission, Ministry

(D) N.D.C., Planning Commission, Ministry, Legislature

10. కింది వాటిలో ఏది సామాజిక భద్రత చట్టం కాదు

(A) గ్రాట్యుటీ చెల్లింపు చట్టం

(B) పనివారల పరిహార చట్టం

(C) ప్రసూతి ప్రయోజన చట్టం

(D) భారత ఒప్పంద చట్టం

11. ప్రగతి పాలన దీనికి ప్రాధాన్యతనిస్తుంది

1. పరిశోధన

2. ప్రగతిశీల రాజకీయ, ఆర్థిక మరియు సామాజిక లక్ష్యాలు

3. పాలనాభివృద్ధి

4. వ్యవసాయాభివృద్ధి

(A) 2, 3

(B) 1, 2

(C) 3, 4

(D) 2, 3, 4

12. ప్రణాళికా పథకాల రూపకల్పనా కార్యక్రమంలో కింది ఏజెన్సీల క్రమం ఏమిటి ?

(A) ప్రణాళికా సంఘం, జాతీయాభివృద్ధి మండలి, శాసన సభ, మంత్రిత్వ శాఖ

(B) మంత్రిత్వ శాఖ, ప్రణాళికా సంఘం, జాతీయాభివృద్ధి మండలి, శాసన సభ

(C) శాసన సభ, జాతీయాభివృద్ధి మండలి, ప్రణాళికా సంఘం, మంత్రిత్వ శాఖ

(D) జాతీయాభివృద్ధి మండలి, ప్రణాళికా సంఘం, మంత్రిత్వ శాఖ, శాసన సభ

www.sakshieducation.com

13. **A :** The Institution of Lok Pal was primarily designed to be an instrument of redressal of citizens' grievances.

**R :** "Citizens' Charter" is an instrument to improve the quality of public services and helps to enforce citizens' rights.

(A) Both A and R are true and R is the correct explanation of A

(B) Both A and R are true, but R is **not the correct** explanation of A

(C) A is true, but R is false

(D) A is false, but R is true

14. One of the followings author has discussed the characteristic features of the developing countries as below :

1) All countries including those which escaped western colonisation, have consciously tried to introduce some version of modern western bureaucratic administration. In a country which was formally a colony; its administration will almost certainly resemble that of the colonizer

2) These bureaucracies are deficient in skilled manpower necessary for developmental programmes, the shortage being of trained administrators with management capacity, development skills and technical assistance

3) These bureaucracies are other than production oriented

(A) Edward Widner

(B) George Fredrickson

(C) Ferrel Heady

(D) Milton Esman

13. **ఎ :** లోకపాల్ వ్యవస్థ ప్రధానంగా పౌరక్లేశ నివారణకు రూపకల్పన చేయబడింది.

**ఆర్:** ప్రజా సేవల నాణ్యతను పెంపొందించడానికి పౌర హామీ పత్రం ఒక సాధనమే కాకుండా ప్రజల హక్కులను నెరవేర్చడానికి దోహదపడుతుంది

(A) ఎ మరియు ఆర్ రెండూ సరియైనవే మరియు ఆర్ ఎ కు సరియైన వివరణ

(B) ఎ మరియు ఆర్ రెండూ సరియైనవే. కాని ఆర్ ఎ కు సరియైన వివరణ కాదు

(C) ఎ సరియైనది కాని ఆర్ తప్పు

(D) ఎ తప్పు కాని ఆర్ సరియైనది

14. కింద పేర్కొన్న రచయితలలో ఒకరు అభివృద్ధి చెందుతున్న దేశాల లక్షణాలను ఈ కింది విధంగా చర్చించినారు

1) పాశ్చాత్య వలస వాదానికి గురికాకుండా ఉన్న అన్ని దేశాలు ఆధునిక పాశ్చాత్య ఉద్యోగిస్వామ్యపాలనా లక్షణాలలో కొన్నింటిని ప్రవేశపెట్టడానికి ప్రయత్నాలు చేసాయి. ఏ దేశం అయితే వలసవాద దేశంగా ఉందో ఆ దేశపు పరిపాలనలో దాదాపుగా వలస వాదాన్ని చలాయించే దేశపు (colonizer) లక్షణాలన్నీ ప్రతిబింబించబడతాయి

2) ఈ దేశాల ఉద్యోగిస్వామ్యంలో అభివృద్ధి కార్యక్రమాల అవంలుకు కావల్సిన తగిన నైపుణ్యంగల మానవవనరులు కొరబడినాయి. ఈ కొరతకు ప్రధాన కారణం : సాంకేతిక సహాయం, అభివృద్ధికి కావలసిన నైపుణ్యత, నిర్వహణ సామర్థ్యం, శిక్షణ పొందిన అధికారులు లేకపోవడమే

3) ఈ దేశాల ఉద్యోగిస్వామ్యంలోని వారికి ఉత్పత్తి అవసరాలకు తగినట్లుగా మార్చుకొనే స్వభావం లేని వారు

(A) ఎడ్వర్డ్ వీడ్నర్

(B) జార్జ్ ఫ్రెడరిక్సన్

(C) ఫెరల్ హెడీ

(D) మిల్టన్ ఈస్మన్

www.sakshieducation.com

**15.** Which Article of the Indian Constitution abolishes “untouchability” ?

(A) Art. 14

(B) Art. 15

(C) Art. 16

(D) Art. 17

**16.** Match the List I to List II

| | **List I** | | **List II** |
|---|---|---|---|
| A. | Social Equity | 1. | Bazar Canteen |
| B. | Cross-Cultural Administrative Study | 2. | Comparative Public administration |
| C. | Social Groups in Developing Society | 3. | New Public Administration |
| D. | Economic Scenario in Developing Society | 4. | Clects |

| | A | B | C | D |
|---|---|---|---|---|
| (A) | 2 | 3 | 1 | 4 |
| (B) | 3 | 2 | 4 | 1 |
| (C) | 1 | 2 | 4 | 3 |
| (D) | 4 | 1 | 2 | 3 |

**15.** భారత రాజ్యాంగంలోని ఏ ప్రకరణ ద్వారా అంటరానితనం నిర్మూలించబడుతుంది

(A) ప్రకరణ14

(B) ప్రకరణ15

(C) ప్రకరణ 16

(D) ప్రకరణ17

**16.** మొదటి పట్టికను రెండవ పట్టికతో జతపరుచండి

| | **పట్టిక – I** | | **పట్టిక – II** |
|---|---|---|---|
| A. | సామాజిక సమానత్వం | 1. | బజార్ క్యాంటీన్ |
| B. | భిన్న సంస్కృతుల పాలనా అధ్యయనం | 2. | తులనాత్మక ప్రభుత్వ పాలన |
| C. | అభివృద్ధి చెందుతున్న సమాజాలలో సామాజిక సమూహాలు | 3. | నూతన ప్రభుత్వ పాలన |
| D. | అభివృద్ధి చెందుతున్న దేశాలలో నెలకొన్న ఆర్థిక పరిస్థితి | 4. | క్లెక్ట్స్ |

| | A | B | C | D |
|---|---|---|---|---|
| (A) | 2 | 3 | 1 | 4 |
| (B) | 3 | 2 | 4 | 1 |
| (C) | 1 | 2 | 4 | 3 |
| (D) | 4 | 1 | 2 | 3 |

www.sakshieducation.com

17. Which one is not the characteristic of a Prismatic Society ?

(A) Heterogeneity

(B) Overlapping

(C) Institutionalization

(D) Elite domination

18. **A :** Administrative corruption is rooted in administrative as well as non-administrative sources

**R :** Administrative corruption is an upshot of secrecy and confidentiality in the conduct of public affairs

(A) Both A and R are true and R is the correct explanation of A

(B) Both A and R are true, but R is **not** the correct explanation of A

(C) A is true, but R is false

(D) A is false, but R is true

19. Making inferences from a very specific observation to a broad generalization is called

(A) Induction

(B) Deduction

(C) Logic

(D) Conclusion

20. The Citizen Charter launched by P.M. of U.K., John Major in 1991 aims at

1. Making administration accountable and citizen friendly
2. Ensuring transparency
3. Adopting a stake-holder approach
4. Giving rights to citizens

(A) 1, 2, 3 (B) 2, 3, 4

(C) 1, 2, 4 (D) 1, 3, 4

17. కింది వాటిలో పారదర్శిక సమాజపు లక్షణం కానిది ఏది ?

(A) భిన్నత్వం

(B) అతివ్యాప్తి

(C) వ్యవస్థీకరించబడడం

(D) శిష్టుల ఆధిపత్యం

18. **ఎ :** పాలనా అవినీతికి మూలాలు పాలన మరియు పాలనేతర అంశాల్లో ఉన్నాయి

**ఆర్ :** ప్రభుత్వ కార్యక్రమాలను రహస్యంగా నిర్వహించడం వల్ల పాలనలో అవినీతి కారణమవుతుంది

(A) ఎ మరియు ఆర్ రెండూ సరియైనవే మరియు ఆర్ ఎ కు సరియైన వివరణ

(B) ఎ మరియు ఆర్ రెండూ సరియైనవే కాని ఆర్ ఎ కు సరియైన వివరణ కాదు

(C) ఎ సరియైనది కాని ఆర్ తప్పు

(D) ఎ తప్పు కాని ఆర్ సరియైనది

19. ప్రత్యేక విషయాల అనుభవం ఆధారంగా వచ్చిన సూత్రాలను, స్థూల సార్వజనీన సూత్రంగా అర్థాన్వయం చేయడాన్ని

(A) ఆగమన

(B) నిగమన

(C) తర్కం

(D) ముగింపు

20. బ్రిటన్ ప్రధాని జాన్ మేజర్ 1991 లో పౌర హామీ పత్రాన్ని ఏ లక్ష్యాలను సాధించడానికి ప్రారంభించడమైనది

1. పాలనను ప్రజలకు సమ్మతంగా, సానుకులంగా ఉండేటట్లు చేయడానికి
2. పారదర్శకతను సాధించడానికి
3. స్టేక్ – హోల్డర్ దృక్పథాన్ని పాటించడానికి
4. పౌరులకు హక్కులను ఇవ్వడానికి

(A) 1, 2, 3 (B) 2, 3, 4

(C) 1, 2, 4 (D) 1, 3, 4

www.sakshieducation.com

21. Formalism is referred as

(A) Simultaneous presence side by side of quite different kind of system

(B) The degree of discrepancy and congruence between formally prescribed norms and realities and effective practice of norms

(C) Extent to which formally differentiated structure of a diffracted society co-exist with undiffracted structure of fused type

(D) Very high degree of congruence

22. Under which schedule of the Indian Constitution, Acts and Regulations cannot be declared to be void, though they may be inconsistent with some provisions mentioned under the Fundamental Rights ?

(A) 9th Schedule

(B) 10th Schedule

(C) 12th Schedule

(D) None of the above

23. The objective of social reform is to

(A) Help minority group

(B) Assist socially and economically weaker group

(C) Bring about social change

(D) Provide help to senior citizens

21. లాంఛనత్వం దేనిని సూచిస్తుంది ?

(A) భిన్న వ్యవస్థలు ఏక కాలంలో ఒక దాని ప్రక్క ఒకటి కలిసి ఉనికిలో ఉండడం

(B) లాంఛనంగా నిర్దేశించిన ప్రమాణాలకు మరియు వాస్తవాలకు వాటి ఆచరణకు మధ్య ఉండే ద్వైదీ భావ, ఏకీభావ మోతాదు

(C) ప్రతిఫలన సమాజాలలో లాంఛనంగా విఘటన చెందిన నిర్మాణం సంయోజిత సమాజాల విఘటన చెందని సమాజంతో కలిసి రెండూ ఉనికిలో ఉండడం

(D) అమిత స్థాయిలో అన్ని విధాలుగా అనుకూలమైనది

22. చట్టాలు మరియు నియమాలు ప్రాథమిక హక్కులకు భంగం కలిగినప్పటికీనీ అవి చెల్లనేరవని భారత రాజ్యాంగంలోని ఏ షెడ్యూల్ తెలుపుతుంది

(A) తొమ్మిదవ షెడ్యూల్

(B) పదవ షెడ్యూల్

(C) పన్నెండవ షెడ్యూల్

(D) పైవేవీ కావు

23. సామాజిక సంస్కరణల లక్ష్యం

(A) అల్పసంఖ్యాక వర్గాల వారికి సహాయపడడం

(B) సామాజికంగా మరియు ఆర్థికంగా వెనుకబడిన వర్గాలకు సహాయపడడం

(C) సామాజిక మార్పును తీసుకురావడం

(D) వృద్ధులకు సహాయాన్ని అందించడం

www.sakshieducation.com

24. Which of the following characteristics are correct with respect to hypothesis ?

1. Clarity
2. Specificity
3. Related with theories
4. Appropriate size

(A) 1, 2, 3
(B) 1, 2, 3, 4
(C) 2, 3, 4
(D) 4 only

25. Abolition of dowry is an example of

(A) Social work
(B) Social service
(C) Social reform
(D) All the above

26. Under which Article of the Indian Constitution was Commissioner for Linguistic Minorities created ?

(A) Article 351-B
(B) Article 16 (4)
(C) Article 15 (4)
(D) Article 350-B

27. Which of the following scholar is not associated with New Public Management ?

(A) Christopher Hood
(B) Osborne and Gabler
(C) Polit
(D) George Frederickson

24. పరికల్పనకు సంబంధించినంత వరకు కింది వాటిలో ఏ లక్షణాలు సరియైనవి

1. స్పష్టత
2. స్పష్టంగా సూచించుట
3. సిద్ధాంతాలకు సంబంధించినది
4. సరియైన పరిమాణం

(A) 1, 2, 3
(B) 1, 2, 3, 4
(C) 2, 3, 4
(D) 4 మాత్రమే

25. వరకట్న నిషేధం దీనికి ఉదాహరణ

(A) సంఘ సంక్షేమం
(B) సంఘ సేవ
(C) సంఘ సంస్కరణ
(D) పైవన్నీ

26. భాషపర అల్పసంఖ్యాక వర్గాల కమీషనర్‌ను భారత రాజ్యాంగంలోని ఏ ప్రకరణ ద్వారా ఏర్పాటు చేయబడుతుంది

(A) ప్రకరణ 351-B
(B) ప్రకరణ 16 (4)
(C) ప్రకరణ 15 (4)
(D) ప్రకరణ 350-B

27. కింది వారిలో నూతన ప్రభుత్వ నిర్వహణతో సంబంధం లేని పాలనా శాస్త్రవేత్త ఎవరు ?

(A) క్రిష్టొఫర్ హుడ్
(B) ఆస్‌బర్న్ మరియు గాబ్లర్
(C) పొలిట్
(D) జార్జ్ ఫ్రెడరిక్‌సన్

www.sakshieducation.com

28. "I believe that the objective for disinvestment should be to benefit the public, the consumer and the investor and at the same time to improve the competitiveness and eliminate monopoly". Who made this statement ?

(A) George Fernandes

(B) Man Mohan Singh

(C) Pranab Mukerjee

(D) Montek Singh

29. The incrementalist approach to policy making is advocated by one of the following

(A) Charles Lindbloom

(B) David Easton

(C) Y. Dror

(D) A. Etzioni

30. "Policy science can be partly described as the discipline that searches for policy knowledge that seeks general policy issue knowledge and policy making knowledge and integrates then in to a distinct study". Identify the author of this statement.

(A) David Easton

(B) Yehezekel Dror

(C) Charles Lindbloom

(D) Nicholas Henry

28. నేను నమ్మేది ఏమిటంటే, " పెట్టుబడుల ఉపసంహారణ లక్ష్యం ప్రజలకు, వినియోగదారునికి – పెట్టుబడిదారునికి ప్రయోజనకారిగా ఉండడం మరియు అదే సమయంలో గుత్తాధిపత్యాన్ని నిర్మూలించి పోటీతత్వాన్ని పెంపొందించడం". ఈ వ్యాఖ్యానాన్ని ఎవరు చేశారు ?

(A) జార్జ్ ఫెర్నాండెస్

(B) మన్‌మోహన్ సింగ్

(C) ప్రణబ్ ముఖర్జీ

(D) మాంటెక్ సింగ్

29. దిగువ పేర్కొన్న వారిలో ఎవరు విధాన రూపకల్పనకు అంచెలంచెల దృక్పధాన్ని ప్రతిపాదించారు ?

(A) చార్లెస్ లిండ్‌బ్లూమ్

(B) డేవిడ్ ఈస్టన్

(C) వై. డ్రార్

(D) ఎ. ఎడ్జైని

30. "విధాన శాస్త్రమనేది విధాన విజ్ఞాన అధ్యయనంలో భాగమే కాకుండా, అది సాధారణ విధాన విజ్ఞానాన్ని మరియు విధాన రూపకల్పన విజ్ఞానాన్ని జతపరచడం వల్ల అది ఒక ప్రత్యేక అధ్యయన అంశంగా సంతరించుకుంటుంది"
ఈ వ్యాఖ్యానాన్ని పేర్కొన్న రచయిత ఎవరు ?

(A) డేవిడ్ ఈస్టన్

(B) ఎజికల్ డ్రార్

(C) చార్లెస్ లిండ్‌బ్లూమ్

(D) నికోలస్ హెన్రీ

www.sakshieducation.com

**31.** Match the List I with the List II

| List I | List II |
|---|---|
| A. Bureaucratic | 1. Agraria, Transition, Industria |
| B. Behavioural | 2. Administrative system is a sub-system in the society |
| C. General System | 3. Analysis of human behaviour in administrative setting |
| D. Ecological | 4. Legal-Rational Authority |

| | A | B | C | D |
|---|---|---|---|---|
| (A) | 4 | 3 | 1 | 2 |
| (B) | 3 | 4 | 1 | 2 |
| (C) | 3 | 4 | 2 | 1 |
| (D) | 4 | 3 | 2 | 1 |

**32.** Grapevine refers to

(A) Formal communication

(B) Communication using groups

(C) Informal communication

(D) Downward communication

**31.** మొదటి పట్టికను రెండవ పట్టికతో జతపరచండి

| పట్టిక – I | పట్టిక – II |
|---|---|
| A. ఉద్యోగిస్వామ్య | 1. పారిశ్రామిక, సాంప్రదాయ, వ్యవసాయ |
| B. ప్రవర్తనవాదం | 2. పాలన సమాజంలో ఒక ఉపవ్యవస్థ |
| C. సాధారణ వ్యవస్థ | 3. పాలనా నిర్మాణంలో మానవ ప్రవర్తన విశ్లేషణ |
| D. ఆవరణ (Ecological) | 4. న్యాయ – హేతుబద్ధ అధికారం |

| | A | B | C | D |
|---|---|---|---|---|
| (A) | 4 | 3 | 1 | 2 |
| (B) | 3 | 4 | 1 | 2 |
| (C) | 3 | 4 | 2 | 1 |
| (D) | 4 | 3 | 2 | 1 |

**32.** ‘గ్రేప్ వైన్’ దీనికి సూచిక

(A) లాంఛన ప్రాయమైన ప్రసారాలకు

(B) సమూహాలకు వర్తించే / ఉపయోగించే ప్రసారాలకు

(C) లాంఛనప్రాయం కాని ప్రసారాలకు

(D) అధోముఖ ప్రసారాలు

www.sakshieducation.com

33. Which of the following propositions are useful for rational decision making ?

1. The values taken as organisational objectives must be definite, so that the degree of realisation in any situation can be assessed
2. It must be possible to choose factual premises whose truth or falsehood is not definitely known
3. It must be possible to form judgements as to the probability that particular action will implement these objectives

(A) 1, 2

(B) 2, 3

(C) 1, 3

(D) 1, 2, 3

34. Identify the chronological order in which the following institutions were established

1. National Integration Council
2. Central Vigilance Commission
3. Bureau of Public Enterprises

(A) 3, 1, 2

(B) 3, 2, 1

(C) 2, 3, 1

(D) 2, 1, 3

33. కింద పేర్కొన్న ఏ వ్యాఖ్యానాలు (propositions) హేతుబద్ధ నిర్ణయీకరణకు ఉపయోగపడుతాయి ?

1. వ్యవస్థ లక్ష్యాలకు సంబంధించి విలువలు ఖచ్చితమైనవిగా ఉంటే వాటిని ఎటువంటి పరిస్థితులలోనైనా సాధించడాన్ని అంచనావేయడం
2. ముందుగా చెప్పబడిన వాస్తవాలను తప్పనిసరిగా ఎంచుకోవడంవల్ల వాటి సత్యాలను లేదా తప్పులను ఖచ్చితంగా తెలుసుకోవడం సాధ్యం కాదు
3. ఒక నిర్దిష్టచర్య లక్ష్యాలను చేరుకుంటుందనే విషయంలో అంచనా వేయడం సాధ్యం

(A) 1, 2

(B) 2, 3

(C) 1, 3

(D) 1, 2, 3

34. క్రింద పేర్కొన్న సంస్థల ఏర్పాటులో కాలక్రమానుసారాన్ని గుర్తించండి

1. జాతీయ సమైక్యతా మండలి
2. కేంద్ర నిఘా సంఘం
3. ప్రభుత్వ రంగ సంస్థల బ్యూరో

(A) 3, 1, 2

(B) 3, 2, 1

(C) 2, 3, 1

(D) 2, 1, 3

www.sakshieducation.com

35. Administration is a planned approach to the solving of all kinds of problems in almost every individual or group activity, both public and private. The above statement refers to

1. Planning
2. Co-operation
3. Generating profit
4. Providing goods

(A) 1, 2
(B) 1, 3
(C) 3, 4
(D) 2, 4

36. Who defined the development as a state of mind, a tendency and a direction rather than a fixed goal ?

(A) F. W. Riggs
(B) Weidner
(C) Milton J. Esman
(D) C. I. Barnard

37. The Mahatma Gandhi National Rural Employment Guarantee Programme seeks to provide guaranteed employment for atleast

(A) 90 days
(B) 100 days
(C) 150 days
(D) 200 days

35. "ప్రభుత్వ, ప్రభుత్వేతర వ్యవస్థలలో వ్యక్తుల లేదా సమూహచర్యలకు సంబంధించిన సమస్యలను పరిష్కరించడానికి పాలన ఒక ప్రణాళికాబద్ధమైన దృక్పథం" ఈ వ్యాఖ్యానం దేనికి సూచిక

1. ప్రణాళిక
2. సహకారం
3. లాభార్జన
4. వస్తువుల కల్పన

(A) 1, 2
(B) 1, 3
(C) 3, 4
(D) 2, 4

36. "అభివృద్ధిని ఒక నిర్దిష్టమైన లక్ష్యంగా కాకుండా అది ఒక మానసిక స్థితి, ఒక ధోరణి, ఒక నిర్దేశకత్వం", అని నిర్వచించింది ఎవరు ?

(A) ఎఫ్. డబ్ల్యూ. రిగ్స్
(B) వీడ్నర్
(C) మిల్టన్. జె. ఈస్మన్
(D) సి. ఐ. బెర్నార్డ్

37. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ కార్యక్రమం కనీసంగా ఎన్ని రోజుల ఉపాధి హామీని కల్పించడానికి ఉద్దేశించబడినది

(A) 90 రోజులు
(B) 100 రోజులు
(C) 150 రోజులు
(D) 200 రోజులు

www.sakshieducation.com

**38.** Who among the following is not called as a Neo-Human Relations Philosopher ?

(A) Likert

(B) A. Maslow

(C) Mc Gregor

(D) Luther Gullick

**39.** "Participant Observation" as a technique in Research method can be successful only if

1. The Researcher participates in activities
2. The researcher is accepted by the community he/she studies
3. The observations are undertaken outside the community he/she studies

(A) 1, 2, 3

(B) 2 and 3

(C) 1 and 2

(D) 1 and 3

**40.** **A :** Development programmes like IRDP, MGNRZGA etc., have been activated to empower the poor and address the problem of poverty

**R :** Empowerment refers to transfer of control over decisions and resources for equity, participation and sustainability

(A) Both A and R are true and R is the correct explanation of A

(B) Both A and R are true, but R is not the correct explanation of A

(C) A is true, but R is false

(D) A is false, but R is true

**38.** క్రింది వారిలో ఎవరు 'నవ్య – మానవ సంబంధ' పాలనా తత్త్వవేత్తగా పిలువబడరు

(A) లైకర్ట్

(B) ఎ. మాస్లో

(C) మెక్ గ్రెగర్

(D) లూథర్ గల్లిక్

**39.** పరిశోధనలో భాగస్వామ్య పరిశీలన పద్ధతి ఎప్పుడు విజయవంతం అవుతుంది అంటే

1. పరిశోధనలో పరిశోధకుడు భాగస్వామ్యమైనపుడు
2. అధ్యయనానికి పరిగణలోనికి తీసుకొన్న జన సమూహ (community) సభ్యుల సమ్మతిని పరిశోధకుడు పొందినపుడు
3. పరిశోధకుడు అధ్యయనానికి పరిగణలోనికి తీసుకొన్న జన సమూహం (community) కాకుండా, ఇతర జన సమూహ విషయాలను పరిశీలించినపుడు

(A) 1, 2, 3

(B) 2 మరియు 3

(C) 1 మరియు 2

(D) 1 మరియు 3

**40.** **ఎ :** సమగ్ర గ్రామీణాభివృద్ధి, మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టంవంటి మొదలగు అభివృద్ధి కార్యక్రమాల ద్వారా పేదరికాన్ని నిర్మూలించడమే కాకుండా, పేదవారికి సాధికారతను కల్పించడానికి అవి వేగవంతం చేయబడినాయి

**ఆర్:** సమానత్వాన్ని, భాగస్వామ్యాన్ని మరియు సుస్థిరతను సాధించడానికి వనరులపై, నిర్ణయాలపై అధికారాలను బదిలీ చేయడాన్ని సాధికారత సూచిస్తుంది.

(A) ఎ మరియు ఆర్ రెండూ సరియైనవే మరియు ఆర్ ఎ కు సరియైన వివరణ

(B) ఎ మరియు ఆర్ రెండూ సరియైనవే కాని ఆర్ ఎ కు సరియైన వివరణ కాదు

(C) ఎ సరియైనది కాని ఆర్ తప్పు

(D) ఎ తప్పు కాని ఆర్ సరియైనది

www.sakshieducation.com

**41.** **A** : Task theories of leadership behaviour prescribe a clear norm for management

**R** : Leadership style and behaviour are related to administrative effectiveness

(A) Both A and R are true and R is the correct explanation of A

(B) Both A and R are true but R is not the correct explanation of A

(C) A is true, but R is false

(D) A is false, but R is true

**42.** Match List I with List II

| **List I** | **List II** |
|---|---|
| A. Coding | 1. Technique for measuring social interaction |
| B. Correlation | 2. Frequency distribution of events |
| C. Sociometry | 3. Procedure for categorization |
| | 4. Relationship between two or more variables |

| | A | B | C |
|---|---|---|---|
| (A) | 3 | 2 | 1 |
| (B) | 3 | 1 | 4 |
| (C) | 2 | 4 | 1 |
| (D) | 3 | 4 | 1 |

**41.** ఎ : నాయకత్వ ప్రవర్తనకు సంబంధించిన లక్ష్య సిద్ధాంతాలు నిర్వహణ నియమాలను గూర్చి స్పష్టతను కలిగి ఉంటాయి

ఆర్: నాయకత్వ శైలి / ధోరణి మరియు ప్రవర్తన అనే అంశాలు పాలనా పటిష్టతకు సంబంధించినవి

(A) ఎ మరియు ఆర్ రెండూ సరియైనవే మరియు ఆర్ ఎ కు సరియైన వివరణ

(B) ఎ మరియు ఆర్ రెండూ సరియైనవే కాని ఆర్ ఎ కు సరియైన వివరణ కాదు

(C) ఎ సరియైనది కాని ఆర్ తప్పు

(D) ఎ తప్పు కాని ఆర్ సరియైనది

**42.** మొదటి పట్టికను రెండవ పట్టికతో జతపరచండి

| **పట్టిక – I** | **పట్టిక – II** |
|---|---|
| A. క్రోడీకరణ | 1. సామాజిక అంతర్ సంబంధాన్ని కొలిచే శిల్ప పద్ధతి |
| B. సహసంబంధం | 2. తరచుగా సంబంధించే సంఘటనల పంపిణీ |
| C. సామాజిక మితి (Sociometry) | 3. వర్గీకరణ పద్ధతి |
| | 4. రెండు లేదా అంత కంటే ఎక్కువ చలనాంశాల మధ్య సంబంధం |

| | A | B | C |
|---|---|---|---|
| (A) | 3 | 2 | 1 |
| (B) | 3 | 1 | 4 |
| (C) | 2 | 4 | 1 |
| (D) | 3 | 4 | 1 |

www.sakshieducation.com

43. "The primary obstacle to development is administrative rather than economic". Identify the scholar who made this statement ?

(A) F. W. Riggs

(B) Donald Stone

(C) Ferrel Heady

(D) R. K. Arora

44. The data gathered by someone other than the researcher conducting the study is

(A) Primary data

(B) Secondary data

(C) Qualitative data

(D) Quantitative data

45. Which of the following Constitutional Amendment of the Indian Constitution is considered as "practically a revision" ?

(A) 40th Amendment

(B) 42nd Amendment

(C) 44th Amendment

(D) 48th Amendment

43. "అభివృద్ధికి, మిత వ్యయం కన్నా పాలనయే ప్రధాన అడ్డంకి". ఈ వ్యాఖ్యానాన్ని చేసిన తత్త్వవేత్తను గుర్తించండి.

(A) ఎఫ్. డబ్ల్యూ. రిగ్స్

(B) డొనాల్డ్ స్టోన్

(C) ఫెరెల్ హెడీ

(D) ఆర్. కె. అరోరా

44. పరిశోధన అధ్యయనానికి సంబంధించిన దత్తాంశ సేకరణ పరిశోధకుడు కాకుండా ఇతరులచే సేకరింపబడడాన్ని

(A) ప్రాథమిక దత్తాంశం

(B) ద్వితీయ దత్తాంశం (Secondary data)

(C) గుణాత్మక దత్తాంశం

(D) పరిమాణాత్మక దత్తాంశం

45. క్రింద పేర్కొన్న ఏ రాజ్యాంగ సవరణ భారత రాజ్యాంగాన్ని "చాలా వరకు సవరించబడినది" అని భావించడమైంది

(A) 40 వ సవరణ

(B) 42 వ సవరణ

(C) 44 వ సవరణ

(D) 48 వ సవరణ

www.sakshieducation.com

46. Who amongst the following prepared the background paper on "Criteria of relevance" as a frame of reference for Comparative Study of Administration ?

1. Riggs F. W.
2. Herbert Simon
3. Wallace Syrye
4. Herbert Kaufaman

(A) 1, 3
(B) 2, 3
(C) 3, 4
(D) 1, 4

**46.** కింది వారిలో తులనాత్మక పాలన అధ్యయనానికి కావలసిన నేపధ్యానికి అవసరమైన 'సందర్భ ఔచిత్య ప్రాతిపదిక' ("Criteria of relevance") అను వ్యాసాన్ని తయారు చేసిన వారు ఎవరు ?

1. ఎఫ్. డబ్ల్యు. రిగ్స్
2. హెర్బర్ట్ సైమన్
3. వాలెస్ సిరే
4. హెర్బర్ట్ కౌఫామెన్

(A) 1, 3
(B) 2, 3
(C) 3, 4
(D) 1, 4

Read the following paragraph and answer questions **47** to **50** :

### ICT and Rural Development in India

Taking ICTs to the grass root level is a daunting task owing to the sheer geographic expanse of rural areas in India. Besides, the Indian rural areas are marked by poor living standards, illiteracy, poor infrastructure and social problems. The major challenges that need to be addressed for reaching out to the rural common man include :

- Assessment of local needs - every ICT project should consider the local needs of the intended beneficiaries as a starting point.

ఈ క్రింది వ్యాసాన్ని చదివి **47, 48, 49** మరియు **50** ప్రశ్నలకు సమాధానాలు వ్రాయండి.

### ICT and Rural Development in India

భారతదేశం భౌగోళికంగా గ్రామీణ ప్రాంతాలతో అధికంగా కూడుకొని ఉండడంవల్ల సమాచార ప్రసార సాంకేతిక పరిజ్ఞానాన్ని మారుమూల ప్రాంతాలకు తీసుకు వెళ్ళడం చాలా కష్టతరంగా ఉంది. అంతే కాకుండా గ్రామీణ ప్రాంతాలలో పేదరికం, జీవన ప్రమాణాలు ఆశించిన స్థాయిలో లేకపోవడం,, నిరక్షరాస్యత ఇతర సామాజిక సమస్యలు మరియు తగిన మౌళిక వసతులు/సౌకర్యాలు లేకపోవడంవల్ల కూడా ఈ పరిస్థితి మరింత జఠిలమవడానికి కారణమవుతుంది సమాచార ప్రసార సాంకేతిక పరిజ్ఞానాన్ని గ్రామీణ సామాన్య ప్రజానీకానికి అందించడంలో ప్రధాన సవాళ్ళను/అడ్డంకులను పరిష్కరించవలసి ఉంటుంది అవి :

- స్థానిక అవసరాలను అంచనా వేయడం : సమూహాలకు/లబ్ధిదారులకు సంబంధించిన స్థానిక అవసరాలను.



www.sakshieducation.com

ICT solutions based on presumed and felt needs will not yield desired results. In a country as diverse as India the needs would vary from one area to another based on different social conditions, economic bases, cultures, etc.

- Connectivity – Telephone connectivity in India is about 3 percent and will not rise much unless the last mile cost can be lowered. More cost effective communication technologies based on wireless such as CorDect should be explored for use in remote and rural areas.

- Content – Localising government content in local languages and local context is of critical importance in India. For the majority of Indians who speak little or no English, ICTs make little meaning as most of the websites present content in English.

పరిగణలోనికి తీసుకోవడం ప్రతి సమాచార ప్రసార సాంకేతిక పరిజ్ఞానాన్ని అందజేసే లేదా పంపిణీ చేసే ప్రాజెక్టు యొక్క ప్రథమ కర్తవ్యం. వైవిధ్య లక్షణాలు కలిగి ఉన్న భారతదేశం వంటి దేశాలలో ప్రజల అవసరాలు ఒక ప్రాంతానికి మరియు మరొక ప్రాంతానికి తేడాలు ఉంటాయి. అంతేకాక ప్రజల అవసరాలు ఆయా ప్రాంతాల సామాజిక, ఆర్థిక, సాంస్కృతిక మొదలగు అంశాల పై కూడా ఆధారపడి ఉంటాయి. ఈ పరిస్థితులలో సమాచార ప్రసార సాంకేతిక పరిజ్ఞానం పరిష్కారాలను ఆశించిన లక్ష్యాలను సాధించ లేవు.

- టెలిఫోన్ సౌకర్యం కలిగి ఉండడం : గ్రామీణ ప్రాంతాలలో టెలిఫోన్ సౌకర్యం కలిగి ఉన్న వారు (3 శాతం) అతి తక్కువగా ఉన్నారు. ఈ సౌకర్యాన్ని ఎక్కువ మందికి కల్పించాలంటే దూర ప్రాంతాల వారికి తక్కువ ధరలో కల్పించాలి. అంతేకాక మారుమూల/దూర ప్రాంతాల వారికి సమాచార ప్రసార సాంకేతిక పరిజ్ఞానాన్ని అందించడానికి అతి తక్కువ ధర కలిగి ఉన్న ఉత్పత్తి వ్యయానికి దాని వల్ల వచ్చే ప్రయోజనానికి సమంతవాకం సాధించునట్టి (cost effective) కార్డుడెక్టు వంటి తీగలులేని పరికరాల ద్వారా ఈ సదుపాయాలను వినియోగించే ప్రయత్నాలను చేయాలి.

- విషయం (Content) : సమాచార ప్రసార సాంకేతిక పరిజ్ఞానాన్ని అందించడంలో/కల్పించడంలో స్థానిక వ్యవహార భాషను, స్థానిక సందర్భం వంటి విషయాలను దృష్టియందు ఉంచుకోవడం ఎంతైనా అవసరం. ఎందుకంటే గ్రామీణ ప్రాంతాలలో అత్యధిక శాతం మంది ఆంగ్ల భాషను మాట్లాడలేరు కాబట్టి సమాచార ప్రసార సాంకేతిక పరిజ్ఞానం

www.sakshieducation.com

Regular updating of content is also desirable. As a normal process, most of the content should be driven by backend processes and automatically updated. In the absence of full automation the content should be updated regularly on the websites of government agencies.

- Capacity – It is not enough to just provide ICT services. It is equally important to augment human capacity and empower people to utilise ICT to access and use the services.

- Commerce – The underprivileged sections of the society are not very well organized to meet the demands of Internet commerce. Further, the prevailing infrastructure (technical as well as legal) is not strong enough to elicit favourable responses from the people.

- Sustainability – Using and maintaining service delivery centres involve substantial costs and can become a major concern for continuation of rural ICT projects.

Planning for long-term sustenance of the centres is equally crucial for their success. Other usage of the service delivery centres such as local-to-global and local-to-local e-commerce should be explored.

అనేది తక్కువ ప్రయోజనం కలిగి ఉంటుంది. అంతేకాకుండా వెబ్‌సైట్ (Website) లో ఉండే సమాచారం కూడా ఎక్కువగా ఆంగ్ల భాషలో ఉంటుంది. అంతేకాకుండా సమాచారాన్ని ఎప్పటికప్పుడు అధునాతనమైన విధానాలకు/సమాచారానికి అనుగుణంగా చేర్పులు మార్పులు తీసుకురావడం అభిలషణీయమైనది. సమాచారాన్ని పూర్తి స్థాయిలో ఆధునీకరించి, అట్టి సమాచారాన్ని వాటంతట అవే పనిచేయగల పరికరాలను అమర్చి ప్రభుత్వ సంస్థల అంతర్జాలంలో పొందుపరుచాలి.

- **సామర్థ్యం** : సమాచార ప్రసార సాంకేతిక పరిజ్ఞాన సేవలను కల్పించడం మాత్రమే సరిపోదు ప్రజల సామర్థ్యాన్ని లేదా నైపుణ్యాలను పెంచి వారికి ఈ సమాచార ప్రసార సాంకేతిక పరిజ్ఞాన సేవలను అందుబాటులో ఉంచి, వాటిని వినియోగించుకొనే శక్తి సామర్థ్యాలను కల్పించడం కూడా చాలా ముఖ్యం.

- **వాణిజ్యం** : అంతర్జాల వాణిజ్యానికి అనుగుణంగా సమాజంలోని పేదప్రజలు సమాయాత్తంగా లేరని చెప్పవచ్చు. అంతేకాకుండా ప్రస్తుతమున్న మౌళిక వసతుల (సాంకేతిక, న్యాయబద్ధమైన) పట్ల ప్రజల నుండి అనుకూలమైన ప్రతిస్పందన సాధించడానికి అనువుగా లేవు.

- **సుస్థిర** : సమాచార ప్రసార సాంకేతిక పరిజ్ఞాన సేవల పంపిణీ కేంద్రాల నిర్వహణ అధిక వ్యయంతో కూడుకోవడం వల్ల గ్రామీణ ప్రాంతాలలో సమాచార ప్రసార సాంకేతిక పరిజ్ఞాన ప్రాజెక్టులను కొనసాగించడమనేది ప్రధాన సమస్య. ఈ ప్రాజెక్టులు సఫలీకృతం కావాలంటే, సేవల పంపిణీ కేంద్రాల కొనసాగింపుకు దీర్ఘకాలిక ప్రణాళికలు రూపొందించడం కూడా అత్యంత ప్రధానాంశం. అంతేకాకుండా ఇతర సేవల పంపిణీ కేంద్రాలు ముఖ్యంగా ఇ – వాణిజ్యం వంటి సేవలను వినియోగించే విషయాన్ని పరిశీలించాలి/పరిగణలోనికి తీసుకోవాలి.

www.sakshieducation.com

47. Taking ICT to the grass root level in India is a difficult task because of

1. Illiteracy, poor infrastructure and social problems
2. Similarity of local needs
3. Lack of uniformity in language and context

(A) 1 and 2

(B) 2 and 3

(C) 1 and 3

(D) 1, 2, 3

48. **A** : Cost effective communication technologies help rural areas

**R** : Poor living standards in rural areas hamper telephone connectivity

(A) Both A and R are true and R is the correct explanation of A

(B) Both A and R are true but R in not the correct explanation of A

(C) A is true but R is false

(D) A is false but R is true

47. భారతదేశంలో మారుమూల గ్రామీణ ప్రాంతాలకు సమాచార ప్రసార సాంకేతిక సేవలను అందించడం చాలా కష్టమైన పని, ఎందుకంటే

1. నిరక్షరాస్యత, తగిన మౌలిక వసతులు లేకపోవడం మరియు సామాజిక సమస్యలు ఉండడం
2. స్థానిక అవసరాలు ఒకే రీతిగా ఉండడం
3. భాషలో, సందర్భంలో ఏక రూపత లేకపోవడం

(A) 1 మరియు 2

(B) 2 మరియు 3

(C) 1 మరియు 3

(D) 1, 2, 3

48. ఎ : ఉత్పత్తి వ్యయానికి దాని వల్ల వచ్చే ప్రయోజనానికి సమతూకం సాధించే ప్రసార సాంకేతిక వ్యవస్థలు గ్రామీణ ప్రాంతాలలో ఉపయోగకరంగా ఉంటాయి

ఆర్: గ్రామీణ ప్రాంతాలలో ప్రజలకు కనీస జీవన ప్రమాణాలు లేకపోవడం వల్ల వారు టెలిఫోన్ సౌకర్యాన్ని కలిగి ఉండడానికి ఆటంకమవుతుంది

(A) ఎ మరియు ఆర్ రెండూ సరియైనవి మరియు ఆర్ ఎ కు సరియైన వివరణ

(B) ఎ మరియు ఆర్ రెండూ సరియైనవి కాని ఆర్ ఎ కు సరియైన వివరణ కాదు

(C) ఎ సరియైనది కాని ఆర్ తప్పు

(D) ఎ తప్పు కాని ఆర్ సరియైనది

www.sakshieducation.com

**49.** Match List I with List II

| List I | List II |
|---|---|
| A. Content | 1. Accessibility and empowerment |
| B. Sustainability | 2. Local based ICT solutions |
| C. Capacity | 3. Context and language |
| | 4. Ability to support ICT projects on a long-term basis |

| | A | B | C |
|---|---|---|---|
| (A) | 3 | 2 | 4 |
| (B) | 3 | 4 | 1 |
| (C) | 3 | 1 | 4 |
| (D) | 3 | 2 | 1 |

**50. A** : ICT solutions based on presumed and felt needs will not yield desired results in rural areas

**R** : Rural needs vary according to social, economic and cultural condition

(A) Both A and R are true and R is the correct explanation of A

(B) Both A and R are true, but R is **not** the correct explanation of A

(C) A is true, but R is false

(D) A is false, but R is true

**49.** మొదటి పట్టికను రెండవ పట్టికతో జతపరచండి

| పట్టిక – I | పట్టిక – II |
|---|---|
| A. విషయం | 1. అందుబాటులో మరియు సాధికరత |
| B. సుస్థిర | 2. స్థానిక ఆధారిత సమాచార ప్రసార సాంకేతిక పరిజ్ఞాన పరిష్కారాలు |
| C. సామర్థ్యం | 3. సందర్భం మరియు భాష |
| | 4. దీర్ఘ కాలికంగా సమాచార ప్రసార సాంకేతిక పరిజ్ఞాన ప్రాజెక్టులకు సహాయపడే సామర్థ్యం |

| | A | B | C |
|---|---|---|---|
| (A) | 3 | 2 | 4 |
| (B) | 3 | 4 | 1 |
| (C) | 3 | 1 | 4 |
| (D) | 3 | 2 | 1 |

**50.** ఎ : అవసరాలను ముందుగానే ఊహించి, వాటి ఆధారంగా రూపొందించిన సమాచార ప్రసార సాంకేతిక పరిజ్ఞానం గ్రామీణ అవసరాలను ఆశించిన రీతిలో నెరవేర్చ లేవు

ఆర్: గ్రామీణ అవసరాలు సామాజిక, ఆర్థిక మరియు సాంస్కృతిక పరిస్థితులను బట్టి మారుతాయి

(A) ఎ మరియు ఆర్ రెండూ సరియైనవే మరియు ఆర్ ఎ కు సరియైన వివరణ

(B) ఎ మరియు ఆర్ రెండూ సరియైనవే కాని ఆర్ ఎ కు సరియైన వివరణ కాదు

(C) ఎ సరియైనది కాని ఆర్ తప్పు

(D) ఎ తప్పు కాని ఆర్ సరియైనది

www.sakshieducation.com

ANSWERS KEY – PUBLIC ADMINISTRATION
PAPER – II (SUBJECT CODE- 21)

| Q.No | KEY | Q.No | KEY |
|---|---|---|---|
| 1 | C | 26 | D |
| 2 | A | 27 | D |
| 3 | C | 28 | A |
| 4 | A | 29 | A |
| 5 | A | 30 | B |
| 6 | A | 31 | D |
| 7 | C | 32 | C |
| 8 | B | 33 | C |
| 9 | B | 34 | C |
| 10 | D | 35 | A |
| 11 | A | 36 | B |
| 12 | D | 37 | B |
| 13 | B | 38 | D |
| 14 | C | 39 | C |
| 15 | D | 40 | B |
| 16 | B | 41 | B |
| 17 | C | 42 | D |
| 18 | B | 43 | B |
| 19 | A | 44 | B |
| 20 | A | 45 | B |
| 21 | B | 46 | C |
| 22 | A | 47 | C |
| 23 | C | 48 | A |
| 24 | A | 49 | B |
| 25 | C | 50 | A |